ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 09.09.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉన్నత విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పన నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

2. ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం పోలింగ్ కొద్ది సేపటి క్రితం ముగిసింది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది.

3. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గతంలో ప్రకటించిన గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని తెలంగాణ పబ్లిస్ సర్వీస్ కమిషన్ ని రాష్ట్ర హైకోర్ట్ ఆదేశించింది.

4. తెలంగాణ ప్రభుత్వం జైళ్ల సంస్కరించేందుకు ప్రగతి శీల చర్యలు తీసుకుంటుందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు.

**<u>సీఎం ఢిల్లీ</u>**

ఉన్నత విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు 9 వేల కోట్ల రూపాయలు వెచ్చించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు తెలిపారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ , ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా

విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి ఢిల్లీలో ఈరోజు కేంద్ర మంత్రి ని కలిసి వివరించారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించి నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ప్రెస్ నోట్

**VP-ELECTION:**

ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం పోలింగ్ కొద్ది సేపటి క్రితం ముగిసింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ సాయంత్రం ఐదింటికి పూర్తైంది. ఓట్ల లెక్కింపు జరుగుతుంది. మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు ఓట్లు వేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మొదట తన ఓటు వేశారు, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ఓటింగ్ కు దూరంగా ఉన్నారు.

**NSD**

**GROUP-1:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గతంలో ప్రకటించిన గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను హైకోర్టు ఈరోజు కొట్టి వేసింది. జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని సర్వీస్ కమిషన్ ని ఆదేశించింది. మూల్యాంకనం సరిగ్గా జరగలేదని , తిరిగి నిర్వహించాలని దాఖలైన పిటిషన్ల ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మెయిన్స్ పరీక్షలు రాసిన అందరు అభ్యర్థుల అన్ని జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాల్సిందేనని ఆదేశించింది. అది సాధ్యపడకపోతే మెయిన్స్ పరీక్షను తిరిగి నిర్వహించి , ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన అందరు

అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని పేర్కొంది. ఈ క్రియ మొత్తం 8 నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు పేర్కొంది.

**MIDDAY**

**KOMATIREDDY:**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని పెండింగ్ ప్రాజెక్టులను త్వరలో పూర్తి చేసి రైతుల సాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లోని జలసౌధలో ఈరోజు నల్గొండ జిల్లా ప్రాజెక్టులపై జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... శ్రీశైలం ఎడమగట్టు కాల్వ ప్రపంచంలోనే అతిపద్ద సొరంగమని, అది పూర్తయితే కృష్ణా జలాలను గ్రావీటి ద్వారా తరలించవచ్చని తెలిపారు. 2027 నాటికి SLBC ని పూర్తి చేస్తామని సాగునీటి శాఖ మంత్రి, ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

**PN**

**CANCER CENTRES:**

రాష్ట్ర వ్యాప్తంగా 34 జిల్లా జనరల్ ఆసుపత్రులలో డే కేర్ క్యాన్సర్ సెంటర్ లను సంగారెడ్డి మెడికల్ కాలేజీ నుండి వర్చువల్ గా వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా క్యాన్సర్ కేసులు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయని, తెలంగాణలో ఏటా 55 వేలకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఈ కేసులు ఏటా 65 వేలు దాటతాయని నిపుణులు హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయ సలహాతో క్యాన్సర్ ను సకాలంలో తెలుసుకొని తగిన చికిత్స ద్వారా వ్యాధిని నిరోధించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.

పిటిసి, సంగారెడ్డి

**బ్రేక్**

**EFLU:**

రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు జర్మన్, జపనీస్ భాషలు నేర్పించేందుకు వీలుగా వైద్య ఆరోగ్య శాఖ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్శిటితో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో ఈరోజు ఒప్పందంపై సంతకాలు జరిగాయి. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ... నర్సింగ్ వృత్తి ప్రాణాలు కాపాడే పవిత్రమైన వృత్తి అన్నారు. నర్సుల నిస్వార్థ సేవలను ముఖ్యంగా కోవిడ్ కాలంలో వారి సేవలను కొనియాడారు. గత సంవత్సరం సుమారు 7 వేల నర్సింగ్ పోస్టులను భర్తీ చేశామని, మరో 2 వేల 322 పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతుందని దామోదర రాజ నర్సింహ తెలిపారు. తెలంగాణ నర్సులకు జర్మనీ, జపాన్ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆ భాషలు నేర్పించే చర్యలు చేపట్టామని, ఇఫ్లూ విశ్వ విద్యాలయం ప్రత్యక్షం గాను, వర్చువల్ గాను తరగతులు నిర్వహిస్తుందని ఆయన చెప్పారు.

**PN**

**MULUGU DIST**

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని , మేడారంలో జరుగునున్న పనులను పరిశీలించడానికి వారంలోగా మేడారంలో పర్యటిస్తారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా మేడారంలో అమ్మవార్ల పూజారులు , అన్ని శాఖల అధికారులతో ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...

**బైట్ ... సీతక్క**

పిటిసి, ములుగు

**GOVERNOR:**

హైదరాబాద్ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి పోలీస్ ఎకాడమిలో ఏర్పాటైన 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇది పోటీ మాత్రమే కాదని క్రమశిక్షణ, కర్తవ్య నిర్వహణ, అంకితభావానికి సంబంధించిన ఉత్సవమని అన్నారు. ఖైదీల భద్రతా, కరుణ, ఖచ్చితత్వంతో వ్యవహరిస్తూనే సంస్కరణ తీసుకురావడం జైలు అధికారులకు సవాలుగా ఉంటుందని గవర్నర్ తెలిపారు. ఖైదీల్లో పరివర్తన కలిగించే సంస్కరణలు తీసుకురావడానికి తెలంగాణ పలు మేలైన చర్యలు తీసుకుందని గవర్నర్ వివరించారు. పోలీస్ పరిశోధనా అభివృద్ధి సంస్థ అదనపు డైరెక్టర్ జనరల్ రవి జోసెఫ్, జైళ్ల శాఖ డైరెక్టర్ సౌమ్య మిశ్రా, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో 21 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 వందల మంది పాల్గొంటున్నారు.

**PN**

**<u>సిద్దిపేట జిల్లా</u>**

"ఏక్ పేడ్ మా కే నామ్" పేరిట మొక్కలు నాటే కార్యక్రమం కింద సిద్దిపేట జిల్లాలో ఒక్కో ఉద్యోగితో ఒక మొక్కను నాటించే వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఈరోజు తెలిపారు. తల్లి పేరున ఒక మొక్క పెంచాలనే కార్యక్రమ స్పూర్తితో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**సౌండ్ బైట్ : జిల్లా కలెక్టర్ హైమావతి**

**పిటిసి, సిద్దిపేట**

**WEATHER:**

రాగల ఆరు రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవవచ్చునని వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్,

నిజామాబాద్ జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రేపు ఆదిలాబాద్, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.

**PN**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 9th SEP, 2025**
**SDP:HR (Released at 16:33) PAGE NO: 01**

**KOMATIREDDY:** State Roads & Buildings Minister Komatireddy Venkat Reddy said that all pending irrigation projects in the erstwhile Nalgonda district are being expedited and farmers' long pending demands for water will soon be met. Speaking at a review meeting on erstwhile Nalgonda district irrigation projects held at Jala Saudha today, the Minister said the Srisailam Left Bank Canal (SLBC) is the world's largest irrigation tunnel and once completed, it will enable Krishna river water to flow through gravity. He expressed happiness that Chief Minister and the Irrigation Minister have assured that SLBC will be completed by 2027. Komatireddy also highlighted the importance of the Brahman Vellimala project in fluoride-affected Narkatpalli mandal, an official statement said. PN 10

**GROUP I:** The Telangana State High Court today cancelled the Group-1 Mains examination results announced earlier by Telangana Public Service Commission (TGPSC). The court directed the Commission to undertake a revaluation of the mains exam papers and declare results based on the revised evaluation today. If revaluation is not feasible, the High Court ordered main examinations be conducted afresh. The ruling came after a batch of petitions was filed by candidates. After hearing arguments from both sides, the High Court delivered its final verdict, setting aside the results declared earlier. MIDDAY 8

**EFLU:** The Telangana Health Department signed an agreement with English and Foreign Languages University (EFLU) to provide German and Japanese language training to students of government nursing colleges. The MoU was signed today in the presence of State Health Minister Damodar Rajanarsimha. Speaking on the occasion, the Minister described nursing as a "sacred profession that saves lives" and praised selfless services of nurses, especially during the Covid pandemic. Highlighting the government's initiatives, Rajanarsimha said about 7,000 nursing posts were filled last year, while recruitment for another 2,322 posts is underway. The Minister noted that nurses from Telangana possess strong professional skills but often miss out on opportunities in Germany and Japan due to language barriers.

To bridge this gap, EFLU will provide both virtual and direct training in German and Japanese over two years, awarding certificates that will help nurses secure overseas jobs. PN 13



**CANCER CENTRES:** State Health Minister Damodar Rajanarsimha today inaugurated virtually 34 District Day Care Cancer Centres set up in Government General Hospitals across the State from Sangareddy Medical College. Speaking on the occasion, the Minister said cancer cases are rising at an alarming rate across the country, with Telangana registering more than 55,000 new cases every year. The Minister expressed caution quoting experts that cancer cases likely to increase to 65,000 annually within next five years. Rajanarsimha said the government is giving priority to prevention, early diagnosis and timely treatment of cancer patients, taking guidance from renowned oncologist Dr Nori Dattatreyudu.**PTC/SR9**

**GHMC:** The Greater Hyderabad Municipal Corporation (GHMC) Commissioner RV Karnan inspected Jiaguda slaughterhouse in Karwan Circle in Hyderabad. The Commissioner issued key directives to strengthen facility's operations. Along with Zonal Commissioner (Khairtabad) Anuraag Jayanthi, Chief Veterinary Officer Dr Abdul Wakil and other GHMC officials, the Commissioner reviewed existing facilities and discussed measures for effective upkeep. Karnan instructed GHMC project engineers to expedite modernisation works, upgrade infrastructure to meet contemporary standards, and strengthen monitoring mechanisms. DESK 8

**GOVERNOR:** The Telangana Governor Jishnu Dev Varma declared 7th All India Prison Duty three-day Meet open at RBVRR Telangana Police Academy in Hyderabad today by lighting ceremonial torch. Addressing the gathering, the Governor said the event was "more than a competition and is a festival of discipline, duty and dedication." He said correctional officers carry one of toughest responsibilities — balancing safety with compassion and firmness with reformation. He noted that Telangana had taken progressive steps in correctional reforms. The sanction of new posts in Sangareddy and Nizamabad Central prisons and readiness of a modern district jail in Siddipet testify to State's commitment to both infrastructure and human resources," he said. Ravi Joseph Lokku, Additional Director General of the Bureau of Police Research and Development, Soumya Mishra, Director General of Telangana Prisons and Correctional Services were present. Over 1,300 participants from 21 states and three Union Territories are taking part in the duty meet. PN 14

**CPI:** The banned CPI (Maoist) Party appointed Tippiri Tirupathi alias Debuji as General Secretary replacing the slain Maoist Nambala Keshav Rao alias Basavaraj, who was killed in an encounter along with 28 Maoists in Narayanpur forests on May 21 this year. Tirupati, a Dalit, hails from Korutla in erstwhile Karimnagar district. He acted as the party's politburo member and led the Central Military Commission. PN 6

**WEATHER:** The Indian Meteorological Centre forecast heavy rainfall at isolated places in Telangana over the next six days. Heavy rains are expected in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Nirmal and Nizamabad districts today. Tomorrow, heavy rainfall is likely in Adilabad, Nirmal, Jayashankar Bhupalapally, Mulugu, and Mahabubabad districts. The Met Centre warned of thunderstorms with lightning and gusty winds isolated places in State during next 5 days. PN 6

**VP – ELECTION:** The voting process for the Vice Presidential election has just concluded. The voting was held between 10 AM and 5 PM. The counting of votes will take place after 6:00 PM. The fight for Vice Presidential election is between NDA nominee and Maharashtra Governor C P Radhakrishnan and INDIA bloc nominee and former Supreme Court Judge B Sudershan Reddy. Members of both Houses of Parliament cast their votes to elect the next Vice President of India. Prime Minister Narendra Modi, was the first among the members who cast his vote. Except BRS party MPs who boycotted the voting MPs of other parties from the State participated in the voting. NSD9

**TGHRC:** Telangana Human Rights Commission (TGHRC) Chairperson Dr. Justice Shameem Akther today presented an appreciation letter to Head Constable Sridhar Varma of the City Armed Reserve (CAR) for his exemplary humanitarian act in rescuing and safely escorting a young woman during last week's heavy rains in the city. Sridhar, who is also deputed as part of the pilot-cum-escort security staff attached to Chairperson, noticed a 22-year-old woman, Nainika, stranded alone at a bus stop on Road No. 3 at Banjara Hills in Hyderabad rescued her from the flooded waters. The Chairperson appreciated his selfless effort in protecting the safety and dignity of a distressed citizen during a natural calamity and stated that such acts uphold the true spirit of policing and human rights protection. PN 10

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 9th SEP, 2025**
**SDP:HR (Released at 17:42) PAGE NO: 04**

**HEADLINES**

1. Telangana State High Court cancels the Group-1 Mains examination results announced earlier by Telangana Public Service Commission.
2. The voting process for Vice Presidential election has just concluded. The counting of votes will take place after 6:00 PM.
3. State Health Minister Damodar Rajanarsimha inaugurates virtually 34 District Day Care Cancer Centres set up in Government General Hospitals across the State.
4. Telangana Governor Jishnu Dev Varma says Correctional officers carry one of toughest responsibilities balancing safety with compassion and firmness with reformation.

**ORDER**

GROUP I – VP ELECTION- CANCER CENTRES — KOMATIREDDY

**BREAK**

EFLU - GOVERNOR — GHMC – CPI - WEATHER – TGHRC - OTHER ITEMS IF ANY…

**KALOJI:** Telangana Chief Minister A Revanth Reddy and Congress MPs on Tuesday paid floral tributes to the portrait of renowned poet and activist Kaloji Narayana Rao at his residence in Delhi on the occasion of his birth anniversary. Chief Minister Revanth Reddy hailed Kaloji as the “People’s Poet” and extended greetings to the people of the state on Telangana Language Day, which is observed on the birth anniversary of the Padma Vibhushan awardee.